## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

-మున్సిపల్‌చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



కాలనీవాసులతో మాట్లాడుతున్న జె.సి

తాడిపత్రిఅర్బన్, జూన్ 17 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా చెత్త సేకరణ వాహనాల్లో వేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలోని సిపిఐ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ డ్రైనేజి బ్లాకులు ఏర్పడకుండా చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ వాహనాల్లో చెత్తను వేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా కొందరు బడా బాబులు పెద్ద మోటర్లు ఏర్పాటు చేసుకుని నీటిని పంపింగ్ చేయడం వల్ల పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొందన్నారు. త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని ఆయన తెలియచేశారు.

## జగనన్న సురక్ష పథకంపై అవగాహన

యల్లనూరు, జూన్ 17 ప్రభాతవార్త



జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్, ఎంపిడిఒలు

మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం జగనన్న సురక్ష పథకంపై తహశీల్దార్ సుమతి, ఎంపిడిఒ వీర్రాజులు పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒ లు, సచివాలయం సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుసంధానంగా జగనన్న సురక్ష కార్య క్రమాన్ని కొత్తగా ఇటీవల ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ నెల 23 నుండి జూలై 23 వరకు జగనన్న సురక్ష పథకం ప్రవేశపెడు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి విజయశేఖర్ నాయుడు, సూపరింటెండెంట్ రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గీత, ఉమాదేవి, కృష్ణవేణి, స్నేహ, సుజాత, మాబు, రెహమాన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాలు - విద్యలో ఆణిముత్యాలు

యాడికి, జూన్ 17 ప్రభాతవార్త



జగనన్న ఆణిముత్యాలు ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

మండలంలోని రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేములపాడు కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం ప్రధానోపాధ్యాయులు డేనియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ ఏడాది 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు జగనన్న ఆణిముత్యాలలో వరుసగా హరిత, సునీత, మనోహర్లకు 3 వేలు, 2 వేలు, వెయ్యి రూపాయల చొప్పున ప్రధానోపాధ్యాయులు డేనియల్ అదనంగా మరో వెయ్యి రూపాయల నగదును అందచేశారు. వీటితో పాటు ప్రశంసాపత్రం, పతకాలను అందచేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచు తలారి అరుణ, ఉప సర్పంచు హసీనాబేగం, తలారి నాగేష్, రషీదు, ఉపాధ్యాయులు రామానుజులరెడ్డి, ఖాజాబాష, పిడి నాగేంద్రబాబు, ఇంద్రాణి, లక్ష్మీకాంతమ్మ, భాగ్యలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి - ఎస్ఐ

యల్లనూరు, జూన్ 17 ప్రభాతవార్త



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డులో వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయానికి దూరంగా వుండవచ్చన్నారు. కావునా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్ఐ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంపత్, హెడ్‌కానిస్టేబుల్ సాంబశివరావు, కానిస్టేబుళ్లు నాగరాజు, వీరశివారెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

## దిశ యాప్‌పై అవగాహన

యల్లనూరు, జూన్ 17 ప్రభాతవార్త



దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో శనివారం దిశ యాప్‌పై సచివాలయం పోలీసులకు ఎస్ఐ రామకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్‌లో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల మహిళలకు మరింత భద్రత వుంటుందన్నారు. ఆపద సమయంలో దిశ యాప్ ఉపయోగిస్తే క్షణాల్లో వారు ఏ ప్రాంతంలో వున్నా రక్షించవచ్చున్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు వుంటే ముందే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వారికి తెలియచేశారు.

## శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు

తాడిపత్రిరూరల్, జూన్ 3 ప్రభాతవార్త



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు.

పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి జగనన్న ఆణిముత్యాల్లో
## ప్రథమ స్థానంలో నిలిచిన పుట్లూరు విద్యార్థిని




విద్యార్థినికి ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న డిఇఒ సాయిరాం

పుట్లూరు, జూన్ 17 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన భార్గవి అనే విద్యార్థిని జిల్లా స్థాయి ఆణిముత్యాలు అవార్డులో ప్రథమ స్థానం కైవశం చేసుకుంది. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఇఒ సాయిరాం చేతుల మీదుగా మెడల్, ప్రశంసాపత్రం, 50 వేల రూపాయల నగదు విద్యార్థిని అందుకున్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆస్మాసాయేదాను సన్మానించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన భార్గవిని మండల అధికారులు అభినందించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన



జగనన్న సురక్షపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పుట్లూరు, జూన్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎంపిడిఒ యోగానందరెడ్డి, తహశీల్దార్ మోహన్‌కుమార్‌లు జగనన్న సురక్ష కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలో ఎంపిడిఒ, తహశీల్దార్ల ఆధ్వర్యంలో రెండు టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రెండు టీములు జూలై 1 నుండి షెడ్యూల్ ప్రకారం గ్రామ సచివాలయాలను సందర్శించడం జరుగుతుందన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఈనెల 19న వారి సచివాలయాల్లో ట్రైనింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. అనంతరం తహశీల్దార్ జగనన్న సురక్ష కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఇళ్ల తిరిగి వారి అవసరాలు తెలుసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మరియు డిప్యూటి తహశీల్దార్ మల్లేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

# స్వర్ణకవచ కిరీట ధారణలో శ్రీ నెట్టికంటుడు

- భక్తాదుల ఆలయ ప్రదక్షిణ మ్రొక్కులకు భంగపాటుగా ఆలయ అధికారుల నిర్వాకం



శ్రీవారి మూలవరులను దర్శించుకుంటున్న భక్తజనులు

గుంతకల్లు, జూన్ 17 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో శ్రీవారి మూలవరులను విశేష అలంకరణలో భాగంగా స్వర్ణకవచ కిరీట ధారణతో భక్తాదులకు దర్శనమిచ్చారు. శ్రీవారికి అతిప్రీతికరమైన వారములలో మంగళ,శనివారములు ప్రతీతి. ఈక్రమంలో శనివారంను పురస్కరించుకుని అందులోను అమావాస్య గడియలు ప్రారంభం కావడంతో ఆలయ అధికారుల పర్యవేక్షణలో అర్చక బృందం శ్రీవారి మూలవరునకు విశేష అభిషేకాలతో ప్రత్యేకంగా స్వర్ణకవచ కిరీట ధారణతో వివిద పుష్పముల అలంకరణ గావింపుతో విశేష పూజలను చేపట్టగా భక్తాదులు దర్శించుకుని వారివారి మ్రొక్కులను తీర్చుకున్నారు. ఈక్రమంలోనే ఆలయ అధికారులు తమ వంతుగా భక్తాదుల నుండి అదనపు ఆదాయంగా టికెట్లు విక్రయాలుతో ఇష్టారాజ్యంగా అధికార దుర్వినియోగం తీరులో ధానార్జనే లక్ష్యంగా తమ ఉద్యోగ విధులను నిర్వహించడం విశేషం. దేవస్థానం అధికారుల విధుల నిర్వహణలో భాగంగా వారి చేష్టలు భక్తాదుల మ్రొక్కులకు భంగకరంగా ఉన్నాయని పలువురు భక్తాదులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తాదుల పట్ల విచక్షణను కోల్పోతూ దేవస్థానం అధికారులు ధనార్జనకు ప్రాధాన్యతగా సేవా టికెట్లు విక్రయాలపై మమకారంగా వారి విధులు నిర్వహించడం కొసమెరుపు. వారి అధికార దర్పంగా శ్రీవారి మ్రొక్కుబడులలో భాగంగా ఆలయ ప్రాకారోత్సవ ప్రదక్షిణలకు ఆటంకం కల్గిస్తూ గేట్లు ఏర్పాటుతో తాళాలు వేసిన వైనం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో పలువురు యువ భక్తాదులు గేటును ఎక్కి దాటుతూ ప్రదక్షిణలకు శ్రీకారం చుట్టగా, వృద్ధులు, మహిళలు గేట్లను ఎక్కలేక తమ చేతకానితనంకు తార్కాణంగా ఉసూరుమంటూ శ్రీవారి సేవలలో భాగమైన ఆలయ ప్రదక్షిణలకు కలిగిన అంతరాయాన్ని సదరు శ్రీ నెట్టికంటుడే చూసుకుంటాడులే అంటూ నిట్టూర్పుగా ఆ గేట్ల నుండి వెనుదిరిగి శ్రీవారి మూలవరుల దర్శనంకు క్యూలైన్ వైపు తరలి వెళ్లడం గమనార్హం. దేవస్థానంలో జరుగుతున ్న వారి ఆగడాల తీరు ఆగమ శాస్త్రంను అవహేళన చేస్తూన్న తీరులో ఉందని, భక్తాదులుగా శ్రీవారి మ్రొక్కుబడులను తీర్చుకునే వారి పట్ల వింత చర్యలుగా ఓ నియంత ధోరణిలో దేవస్థానం అధికారుల చర్యలు హేయంగా ఉన్నాయంటూ పలువురు భక్తాదులు బహిరంగ విమర్శలు చేస్తున్న తీరుండటం గమనార్హం, ఇకనైనా శ్రీవారి సేవల పట్ల కేవలం ధనార్జనే లక్ష్యం కాకుండా అధికారులు చొరవ తీసుకోవాలని, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల భక్తజనుల పట్ల వారి చేష్టలు భంగకరంగా ఉన్నాయంటూ ప్రస్తుతం గేట్లకు తాళం వేసిన తీరులో శ్రీవారి మ్రొక్కుబడుల నిర్వహణలో అడ్డంకిగా భక్తజనుల పట్ల ఇలాంటి చర్యలు తీసుకోవడం హేయంగా ఉందని పలువురు భక్తాదులు బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు దేవస్థానం అధికారుల చేష్టలపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షించి ఆయా అధికారుల పట్ల చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఇలాంటి అడ్డంకులుగా కుట్రపూరిత చర్యలు పునరావృతం కాకుండా శ్రీవారి మ్రొక్కులకు అంతరాయాలను తొలగింపు చర్యలు చేపట్టాలని భక్తజనులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీఆంజనేయస్వామికి ఆకుపూజలు

యల్లనూరు, జూన్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనేయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలిసిన రైతు సంఘం మండల అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి

అమడగూరు, జూన్ 17 ప్రభాతవార్త



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న గుమ్మల ధర్మారెడ్డి

అమడగూరు మండల రైతు సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి శనివారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మండలంలోని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే మండలంలోని వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలోను రైతు సంఘాల కమిటీలను వేయాలని ఎమ్మెల్యే ఆదేశించారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు త్వరలో మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో అన్ని గ్రామాల్లో రైతు సంఘాల కమిటీలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని ఆయన తెలియచేశారు.

## ఉచితంగా తోపుడుబండ్లు, సరుకులు పంపిణీ



పంపిణీ చేయడానికి సిద్దంగా ఉన్న తోపుడు బండ్లు

కదిరి, జూన్ 17 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో రెహిబర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా తోపుడుబండ్లు, సరుకులను శనివారం పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెహబర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహ్మద్ రఫిక్ మాట్లాడుతూ.. పేద ప్రజలను గుర్తించి తోపుడుబండ్లు, సరుకులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి వైసీపీ మాజీ సమన్వయ కర్త ఎస్ఎండి ఇస్మాయిల్, కౌన్సిలర్ షబ్బీర్, ఎంఐఎం ఇన్‌చార్జ్ అక్బర్ ఖాన్, మండీ నజీర్, అబ్దుల్, అమీర్, ఫైద్‌ఖాన్, ఇనాయతుల్లా, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంపై శిక్షణ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కదిరి, జూన్ 17 ప్రభాతవార్త

పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొని వివిధ రకాల అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందే చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కారం చేసే విధంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఇందులో సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లకు స్కీమ్స్ ఏర్పాటు చేసి సమస్యలన్నింటినీ రికార్డు చేసుకుని ఆయా శాఖ అధికారులకు అనుసంధానం చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, తహశీల్దారు అధ్యక్షతన రెండు టీమ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నటరాజన్, ఎంపిడిఓ అంజినప్ప, అధికారులు సచివాలయ ఉద్యోగులు తదితరులుపాల్గొన్నారు.

## టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా ఆంజనేయులు

ఓబుళదేవరచెరువు, జూన్ 17, ప్రభాతవార్త



ఆంజనేయులు

తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా కుంచపు ఆంజనేయులును ఎంపిక చేసినట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు అహర్నిషలు పోరాడుతున్న ఆంజనేయులు సేవలను గురి ్తించి ఈ పదవిని అప్పగించినట్లు ఈ సందర్భంగా పల్లె తెలియచేశారు. జిల్లా కమిటీలో చోటు కల్పించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనునిత్యం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటాని రాజీలేని పోరాటం చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట ్టా ఓబుళరెడ్డి ఇతర నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.

## వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

- వెల్ఫేర్ ఆఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, జూన్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం(కేజిబివి ఎదురుగా ఉన్న)లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున ్నట్లు వసతిగృహ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకూ చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులకు సంబంధించి 55 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పూరించిన దరఖాస్తులను జూన్ 30వ తేదీలోగా వసతిగృహంలో అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9490593115లో సంప్రదించాలన్నారు.

## జగనన్న సురక్ష పథకంపై అవగాహన

ఓబుళదేవరచెరువు, జూన్ 17, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయ భవనంలో మండల ప్రత్యేకాధికారి రమేష్ ఆధ్వర్యంలో శనివారం జగనన్న సురక్ష పథకంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో ఇప్పటిక వరకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన ప్రజలను గుర్తించడం ఈ పథకం ఉద్దేశం అన్నారు. కనుక మండల స్థాయి అధికారులు, సచివాలయ అధికారులు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వివరాలను నమోదు చేయాలన్నారు. ఇందులో అర్హత పొందిన వారికి ఆగష్టు 1 నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఏఓ పూల రెడ్డెప్ప, సచివాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జోగన్నపేట సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనాథ్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో కుడి చెయ్యి విరిగిన విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ప్రమాదానికి గల కారణం అడిగి తెలుసుకున్నారు. డాక్టర్‌గా తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపిపి రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రవికుమార్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పరామరి ్శంచారు.

## స్వామివారిని దర్శించుకున్న కదిరి డిఎస్పి



పాలపాటిదిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న కదిరి డిఎస్పి

నల్లచెరువు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలో ప్రసిద్ధి గాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామివారిని కదిరి డిఎస్పి యం.శ్రీలత నూతనంగా నియమితులైన సందర్భంగా స్థానిక ఎస్సై వరలక్ష్మీతోపాటు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, అర్చకులు డిఎస్పి, ఎస్సైలను ఆహ్వానించి ప్రత్యేక పూజ, దర్శనం కల్పించి తీర ్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వీరికి దుశ్శాలువతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

## కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి తరలిరండి

-తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్



కావడి ప్రవీణ్ కుమార్

తనకల్లు, జూన్ 17, ప్రభాతవార్త:

కదిరి నియోజకవర్గ టిడిపి పార్ ్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నేడు ఆదివారం ఉదయం 9:30 గంటలకు తనకల్లు మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కదిరి పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు జరుగు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని త్వరలో చంద్రబాబునాయుడు చేపట్టబోవు బస్సు యాత్ర ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కదిరి నియోజకవర్గము నుండి ప్రారంభించబడుతుందని, అలాగే రాబోయే ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు సన్నద్దం కావాడానికి దిశా నిర్ధేశం, సూచనలు, సలహాలు చేస్తారన్నారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బొలోరో వాహనం డీ.. వృద్దురాలి చెయ్యి చిద్రం



ప్రమాదంలో వృద్దురాలి చెయ్యి చిద్రమైన దృశ్యం

పామిడి, జూన్ 17 ప్రభాతవార్త

బొలోరో వాహనం డీ కొని కిందపడ్డ వృద్దురాలి చెయ్యిపై వాహనం చక్రాలు ఎక్కటంతో ఆమె చెయ్యి చిద్రమైన సంఘటన శనివారం సాయంత్రం స్థానిక ట్రాన్స్-కో కార్యాలయం సమీపంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి స్థానికులు అందించిన వివరాలిలావున్నాయి.. ట్రాన్స్-కో కార్యాలయం సమీపంలో నివాసముంటున్న వృద్దురాలు లక్ష్మిదేవి తన ఇంటి ముందు శుభ్రం చేస్తుండగా హరికృష్ణ చికెన్ సెంటర్‌కు కోళ్ళను తీసుకొచ్చిన బొలోరో లగేజీ వాహనంను రివర్స్ చేస్తున్న క్రమంలో బంపర్ తగిలి కిందపడ్డ వృద్దురాలి చెయ్యిపై చక్రాలు ఎక్కటం ద్వార చెయ్యి పూర్తిగా చిద్రమైందన్నారు. తీవ్రంగా గాయపడ్డ వృద్దురాలు లక్ష్మిదేవిని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను అనంతపురంకు తరలించారు. జరిగిన సంఘటనపై వృద్దురాలు లక్షి ్మదేవి బందువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

## జూదరులు 11మంది అరెస్ట్

- రూ.13,750లు స్వాధీనం

గుంతకల్లు, జూన్ 17 ప్రభాతవార్త

చట్ట నిషేదాఘ్నల ఉత్తర్వుల మేరకు జూదం,మట్కా వంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... పలువురు తమ కుటుంబాల సంక్షేమంను విస్మరింపు తీరులో డబ్బు సంపాదన పట్ల అత్యాసతో పలు వ్యసనాలకు బానిసై జూదం, మట్కా వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలలో నిమజ్ఞమై అప్పులపాలు కావడం కుటుంబాలు బజారుపాలు కావడం సమంజసం కాదన్న సత్యాన్ని గుర్తించాలన్నారు. పట్టణంలోని మోమినాబాద్ ప్రాంతంలో జూదమాడుతున్న పక్కా సమాచారంతో డిఎస్‌పి యు.నరసింగప్ప ఆదేశాలతో తమ సిబ్బంది దాడులు నిర్వహించామన్నారు. సదరు దాడుల్లో మోమినాబాద్‌కు చెందిన మైల కృష్ణమూర్తి, మైల ప్రసాద్, షేక్ మహమూద్‌లు, వాల్మీకి సర్కిల్‌కు చెందిన దాసరి రాజేష్, రాయదుర్గం మండల ప్రాంతానికి చెందిన గోతి దివాకర్, పత్తికొండ మండలం దేవునబండకు చెందిన బోయ రాముడు, హనుమేష్ నగర్ ప్రాంతానికి చెందిన రామిరెడ్డి గారి బాలిరెడ్డి, తిమ్మాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతవాసి బోయ లక్ష్మీనారాయణ, కసాపురం రోడ్డులో గల రామలింగ కాంప్లెక్స్ ప్రాంతవాసి మంగళ మల్లయ్య, వాల్మీకి నగర్ ప్రాంతవాసి సింగార వాసుదేవ్, కమ్మకొట్టాల ప్రాంతవాసి జగ్గుల సంజీవ్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.13,750ల నగదుతో పాటు 52 పేక ముక్క కార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆ మేరకు పెద్దమనుష్యుల సమక్ష్యంలో పంచనామా చేసి ముద్దాయిలుగా 11మందిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంకు తరలించామన్నారు. ఈ దాడి కార్యక్రమంలో తమ పోలీస్‌సిబ్బంది ఎంతో చాకచక్యంగా వ్యవహరించి దాడులు నిర్వహించడంతో ముద్దాయిలు పట్టుబడ్డా ్డరన్నారు.

